
సిద్దిపేట సంతోషిమాత ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత


సిద్దిపేట కోమటిచెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై మంత్రి హరీశ్‌రావుతో సెల్ఫీ తీసుకుంటున్న ప్రజలు


సిద్దిపేట కోమటిచెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై ప్రసాదాలు తింటున్న మహిళలు, వారి కుటుంబీకులు



సిద్దిపేటలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో చిన్నారి, యువతి


సిద్దిపేట కోమటి చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు



# పూలసింగిడి

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

- పల్లె, పట్టణాల్లో సద్దుల బతుకమ్మ సందడి
- ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసిన బతుకమ్మ సంబురాలు
- పల్లెల్లో మారుమోగిన రామక్క పాట
- భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- విద్యుత్ కాంతులతో జిగేలుమన్న చెరువుకట్టలు

సిద్దిపేట, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక, తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ. ఇది ఆడపడుచుల పండుగ. ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ఆదివారం ముగిసింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. అడవికి, మార్కెట్లకు వెళ్లి వివిధ రకాల పూలను తీసుకొచ్చి ఇంటిల్లిపాది బతుకమ్మలను పేర్చారు. పేర్చిన బతుకమ్మలను గ్రామ, పట్టణ చావిడిలు చెరువుగట్ల వద్ద సాయంత్రం పెట్టి ఆడారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి, మెడలో నగలతో ముస్తాబై పూలతో పేర్చిన బతుకమ్మను గాజుల గలగల వాయిద్యాలుగా మలిచి పల్లవికి శృతి కలుపుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ తీరొక్క పాటలు పాడుతూ ఆడారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఘనంగా ముగిసింది. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర పట్టణ ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. సిద్దిపేటలో మినీ ట్యాంకు బండ్‌గా మారిన కోమటి చెరువు ప్రాంగణమంతా పూలవనంతో మురిసింది. జిల్లా ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకొన్నారు. చెరువు కట్టల వద్ద ప్రభుత్వం లైటింగ్ ఏర్పాటు చేసింది. బతుకమ్మలు నిమజ్జనం చేసే చెరువులకు ప్రత్యేకంగా బతుకమ్మ మెట్లను రంగులతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చెరువు కట్టలు విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోయాయి. ఇలా అన్ని చెరువు కట్టలు విద్యుత్ వెలుగులతో జిగేలుమన్నాయి. అయా నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


హుస్నాబాద్‌లో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మను ఎత్తుకున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


దుబ్బాకలో మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

### హాజరైన ప్రముఖులు

సిద్దిపేటలో ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు శ్రీనిత దంపతులు, చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారు.


సిద్దిపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ


సిద్దిపేటరూరల్: ఇర్కోడులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సిద్దిపేట కోమటి చెరువు కట్టపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సిద్దిపేట కోమటిచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు


హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్టపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హుస్నాబాద్‌లో భారీ బతుకమ్మలతో ఎల్లమ్మ చెరువు కట్టపైకి వస్తున్న మహిళలు

'పిక్చర్ ఆఫ్ ది డే'
సిద్దిపేటలో చిన్నారితో మంత్రి హరీశ్‌రావు




దుబ్బాక టౌన్: దుబ్బాకలో బతుకమ్మ అడుతున్న మహిళలు


చేర్యాల పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దుబ్బాక: బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత

### మారుమోగిన రామక్క పాట..

సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ సింగర్ లక్ష్మమ్మ పాడిన రామక్క పాట గ్రామాల్లో మారుమోగింది. సద్దుల బతుకమ్మలో 'గులాబీల జెండలమ్మ.. గులాబీల జెండలమ్మ... గులాబీల జెండలే రామక్క.... గుర్తుల గుర్తుంచుకో రామక్క' అంటూ పాడిన పాటతో సద్దుల బతుకమ్మను ఆడిపాడారు. సద్దుల బతుకమ్మ నిమజ్జనం అనంతరం మహిళలు గ్రామ చావిడి వద్ద డీజేలు పెట్టుకొని రామక్క పాటపై కోలాటం ఆడారు.


సిద్దిపేటలో వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు


సిద్దిపేటలోని 15వ వార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు